శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ

(3 వ పేజీ తరువాయి)

నేను కొలదిరోజులక్రితం కార్యాంతరం మీద గుంటూరు వెళ్లినప్పుడు వార్తాపత్రికకోసం రైలుస్టేషనుకు వెళ్లేటప్పటికి రైలు అప్పుడే ప్లాటుఫారముమీదికి వచ్చి ఆగింది. లక్ష్మీనారాయణపంతులుగారు ఆబండిలోనుండి దిగివస్తూండడము నా కాశ్చర్యంకలిగించింది. ఆకస్మికంగా, అసంకల్పంగా లభ్యమైన పంతులుగారిదర్శనం మరింత ఆనందంకలిగించింది. పంతులుగారికి నమస్కరించి, ప్రశ్నించాను. 'ఇప్పుడిల్లాసున ఏలూరాగలిగారని' 'అనారోగ్యకారణంవల్ల నిన్ననే విడుదల చేశారు. వెలూరినుండి వస్తున్నాను' అన్నారు. లక్ష్మీనారాయణపంతులుగారికి వార్ధక్యం, అనారోగ్యం, కారాగారవాసం, ప్రయాణపుబడలికకలిగియుండడంవల్ల అప్పుడంతగా వారితో ప్రసంగించి శ్రమకలుగచేయడం "ఇష్టంలేక రేపు సావకాశంగా దర్శనంచేస్తానులెండి" అని అంటూ నేను రైలుబద్దకు వచ్చిన పని నెరవేర్చుకుని, నాపనిమీద వెళ్లిపోయాను. పంతులుగారు తమ సామానులను జట్కాబండిలో నెక్కించుకుని యింటిముఖంపట్టారు.

మరునాడుదయమే వారి జీవితధనము, వారి సృష్టినిదానము అయిన శారదానికేతనానికి వెళ్లాను. అక్కడ ఒకేసారిగా దేశసేవాపరాయణులు, సంఘసంస్కరణతత్పరులు, కర్మవీరులు నన్ను లక్ష్మీనారాయణ, లక్ష్మీబాయమ్మగార్లదర్శనం కగిగింది. లక్ష్మీబాయమ్మగారు దీర్ఘరోగాయలావల్ల, చిక్కిపోయి, చేతులనుగూడ ఎత్తజాలని స్థితిలో మంచంమీదనుండడమువల్ల నొక్క పరిచారిక చిక్కులుపడియున్న యామె శిరోజములను నెమ్మదిగా విడదీస్తూ దువ్వుతూన్నది. నిన్నటి మొన్నటివరకూ రాజకీయరంగంలో స్వాతంత్ర్యపతాకమును చేబూని సింహేంద్రవాహనివలె వీరవిహారం చేస్తూ దేశదాస్య విముక్తికోసం అనేకసార్లు కఠోరకారాగారవాసములకు సరియవుతూవచ్చినలక్ష్మీబాయమ్మగారి నాటిరూపమూ, దీర్ఘరోగపీడితురాలైకృశించి, మంచముమీద పడియున్న ఇప్పటి ఆకారమూ చూస్తే నేనేమైపోతినో నా కేమీ తెలియలేదు. లక్ష్మీనారాయణగారామె పండుకొనియున్న మంచమున కెదురుగా కుర్చీమీదనో రాతిబండమీదనో కూర్చుని ఆమెతో నేమేమో ప్రసంగిస్తున్నారు. నేను వెళ్లడంతోనే ఆ పురాణదంపతుల కిరువురకూ నమస్కరించాను. పంతులుగారు నన్నుచూచి, 'వచ్చావూ రా, కూర్చో' అన్నారు. "ఏమి రావడమండీ పంతులుగారూ! నిర్జలప్రదేశంలో ఇంతపట్టణం పెరుగుతోందంటే నా కాశ్చర్యమూ - జాలికూడా కలుగుతున్నాయి. నిన్ననే వేంకటప్పయ్యపంతులుగారు ఆంధ్రవిశ్వవిద్యాలయం తమ పట్టణములో స్థిరపడితే భవనముల నిర్మాణానికి కావలసినంత విశాలప్రదేశమున్న'దన్నారు. 'నేలరాయి కావలసినంత దొరుకుతుంది గాని నీటిమాట ఏలాగునండీ? త్రాగడానికి మంచినీళ్లుకూడా దొరకడం లేదు. కనీసం నుండే ప్రదేశాలలో నిట్టి పెద్ద సంస్థలను నెలకొల్పడం మహా దోషమే మో అనుకుంటాను!' అన్నాను. పంతులుగారు నవ్వుతూ 'మీ తూర్పోళ్లు మూర్పురు వచ్చిన మరుచటిరోజునుంచీ ఆకలి ఆకలి అంటూ అలమటించిపోతూంటారు. మా పూరి నీళ్లు ఆకలిని పుట్టిస్తాయి' అంటూ తమ నుంటారు అభిమానాన్ని యీవిధంగా చూపిస్తూ, ఒక విధంగా వేంకటప్పయ్యపంతులుగారికి తను వోటు నిస్తూన్నట్లు కనబడ్డారు. 'గోదావరికాలువ లుండబట్టి మీ రట్లాగే అంటూంటారు' అని లక్ష్మీబాయమ్మగారు మా మాటల్లో మాట కలిపారు.

ఆతిథ్యం

'మేము నిడదవోలు వచ్చినప్పుడల్లా పాపం! డాక్టరు బొమ్మకంటి రామమూర్తిగారు ఆతిథ్య మిస్తూ ఎంతో సహాయం చేస్తూండేవారు. ఇప్పుడు వస్తే ఎక్కడ దిగాలనో అనిపిస్తోంది' అన్నారామె. 'ఆందరకూ ఆతిథ్యమిస్తూండే నామిత్రుడు రామమూర్తి చనిపోయినాడు. అట్టి సదయహృదయుడైన డాక్టరు దీక్షితులుగారు మిలిటరీ యుద్యోగంలోకి మేజరుగా వెళ్లిపోయారు. ప్రస్తుతం నిడదవోలులో మాటలాడదగ్గ మనుష్యులుకూడా కరవైపోయినారు. ఏనప్పటికి మీబోటివారు వస్తే మావంటివాళ్లమనుష్యత్వానికి తగినంతవరకైనా ఆతిథ్య మియ్యలేకపోతామా' అన్నాను.

తిక్కన జీవితం

ఇదివరలో లక్ష్మీనారాయణగారు తిక్కనజీవితచరిత్రమును వ్రాస్తూన్నారని కర్ణాకర్ణిగా వినియున్నవాడ నగుటకలన పంతులుగారిని గ్రంథం ఎంతవరకు పూర్తియైన దండీ?" అని ప్రశ్నించాను. ఆయనతో నాకు చిరకాలమునుండి గల చనవు, స్వాతంత్ర్యము, గారాబము నన్ని ప్రశ్నలేయడాని కొకదానికంటె మరియొకటి ముందుకు త్రోయడంవల్ల సాహసించానేమో యనుకున్నాను. "అవునోయి. ఇప్పటికి నెలభై ఆశ్వాసాల గ్రంథమైనది, ఇంకా ముప్పై పూర్తి చేయవలసియున్నది. బయటపడితే పని సాగదు. జైలులో నున్న రెండుసార్లు రెండు ఇరవై అధ్యాయాలు వ్రాయగలిగాను. వ్రాసినమట్టుకు గ్రంథం చదివితే మన రామలింగేశ్వరరావు మొదలగు మిత్రులు మూలపల్లికంటె కోటిరెట్లు బాగుందన్నారు." అన్నారు.

జీవితమా 'ఆంధ్రావళి మోదము, బెరయ' మహాభారతకావ్యమునందలి నవరసభరితములైన పర్వములను రచించిన యాంధ్రకవిమిత్రు డగు తిక్కనగారిది. పూర్వాంధ్ర కవులలో దశకుమార చరిత్రము రచించి తన కృతిని ఇక్కన కంకితము చేస్తూ 'కవిత జెప్పి యాంధ్రకవిమిత్రుని మెప్పించడం బ్రహ్మకైనా సాధ్యం కాదు. అతడు మెచ్చేటట్లుగా దశకుమారచరితమును చెప్పినట్టి ప్రోడను నన్ను వేరే పొగడవలెనా?' అని సగర్వంగా చెప్పుకున్నవాడొక్క కేతనమాత్రమే! కేతనమహాకవి తనకృతిపతి నభివర్ణిస్తూ అతనియొక్క విద్యా సౌందర్యాదులను, రాజకీయ ధురంధరత్వాన్ని, పాండిత్యప్రతిభను శక్తివంచన లేకుండా చిత్రింపగలిగాడు. అట్టి మహాకవి తిక్కన జీవితరచనకు మన లక్ష్మీనారాయణపంతులుగారు పూనుకున్నారం టే సామాన్యమైన గ్రంథమై యుండదు. కొబట్టి ఆగ్రంథంలోని కొన్ని భాగాలను వినాలనే కుతూహలం కలగడం సహజం. పంతులుగారు నాభావాన్ని కనిపెట్టి దానిలోని ఒకఘట్టం చదువుతాను వింటావా?' అంటూ నిశేతనంబాలికను పిలిచి "ఈతాళం నెవితో ఆపెట్టి తీసి దానిలోనున్న పాడుగుపాటి పుస్తకాన్ని పట్టుకుని రా అమ్మా!" అన్నారు. ఆ అమ్మాయి పెట్టె తీసి పుస్తకం తెచ్చి పంతులుగారి కందిచ్చి ప్రక్కగా నిలుచుబడింది. ఆపుస్తకం నీలుపు తాళుగానే కుట్టబడియుండి, దాని కొకయార్ల పెన్సలు పెద్దదారంతో కట్టబడియుండి. ఇది పూర్వపు వైష్ణవులను స్వాములు సుందరొల్లల వంశావళులను నమోదుచేసుకుంటూండే కవిలికట్టవలె దృశ్యాదృశ్యంగా కనబడుతూండే అక్షరసముదాయంతో నిండిన ట్లగపడింది.

వీరలోకం

పంతులుగారు పుస్తకం తెరచి తిక్కన తండ్రియగు కొమ్మన దండాధీశుడు గుంటూరు మండలమును పాలిస్తూ, గుంటూరునుండి సైన్యములను నడిపించుకొనిపోయి వంగవోలు యొద్ద శత్రురాజులతో దలపడి, శత్రుసంహారంచేసి, తానును వీరస్వర్గ మలంకరించడము, ఈఘోరవార్తను గుంటూరులోనున్న కొమ్మనగర్మపత్నికి నివేదించుటకు మారన సంశయాకుల చిత్తంతో రావడము, మారన ముఖలక్షణములను జూచి తాతగారి యింటగారాబముతో పెరుగుతూన్న తిక్కనగారి కుమారుడు వీరకిశోరము 'ఎద్దు మెడమీద కాడి తప్పించుకొనిపోయినదా?' యని అపహాస్యము చేయడము, లక్ష్మీమందిరములో నున్న తన బామ్మగారికి మనమడు మారనశాక నెరిగించి తీసుకొనిరావడము, ఆ వీరమాత మారనను యుద్ధశేషములను గూర్చి ప్రశ్నించడమూ, మారన, శత్రుసంహారమును, కొమ్మన విజయమును గూర్చి నివేదించుచు అమ్మహావీరుని మరణవార్త నతి చాకచక్యముగా విన్నవించడము, యుద్ధక్షేత్రమున దన బ్రాణము లర్పించి శత్రుసంహారముచేసి వీరమరణమునొందిన విభుని మరణవార్త నతి గంభీరముగా, అచంచలముగా, కంటతడిపెట్టకుండ ఆకర్ణించి ఆయన మరల లక్ష్మీమందిరములోనికి మరలి యుపవాసదీక్షతో ధ్యాననిమగ్నలో నిమగ్నురాలైయుండడము, నెల్లూరినుండి తిక్కనధర్మపత్ని సపరివారముగా తన అత్తగారిని దర్శించుటకు గుంటూరు రావడము, కొమ్మన దండాధీశుని మరణవార్త గుంటూరులో విద్యుద్వేగముతో వ్యాపించుటవలన పురజనులు తండోపతండములుగా వచ్చి, కొమ్మనగారి భవనమునకు పరామర్శించుటకు రావడము, ఆయా వీరమాతల వీరసంభాషణములు, పాండిత్య ప్రతిభ, చదివి, వినిపిస్తూంటే యేదో మహాతేజోవంతమైన వీర అమరుల లోకములోనికి మనము పోయి సంచరిస్తున్నట్లు అనుభవము కలుగుతూ వచ్చింది.

ఆనాడు కొమ్మన, తిక్కన, మారన, కేతన మున్నగు మహామహులు సకలశాస్త్రపారంగతులై, గ్రంథరచనమును రుత్తమకవులుగను, రాజ్యచక్ర నిర్వహణమునందు మహామంత్రులుగను, మండలాధీశులుగను, దండనాయకులుగను, మతపోషకులుగను, మతరక్షకులుగను మహోజ్వలమగు నాంధ్రదేశచరిత్రము నెట్లు నిర్మింపగలిగిరో మన కంట్లకు గట్టినట్లుగా వర్ణించుచున్నప్పుడు శివరావుగారు చెప్పినట్లు లక్ష్మీనారాయణగారు సిద్ధహస్తుడనీ, ఆయువలేఖినికి తిక్కనగారి లేఖినికివలెనే ఒకప్రత్యేకవిశిష్టత, ప్రతిభ, ప్రాభవము, ప్రాణము, త్రాణ కలవనీ, ఆయనభాషా శయ్యాను లితరు లలవరుచుకోవడము అసాధ్యమనీ గ్రహించాను. 'ఎద్దు మెడమీద కాడి తప్పించుకొని పోయినదా?' యని తిక్కనగారి కుమారుడు మారనను వ్యంగ్యము చేయుటలో నర్థ మేమి టని పంతులుగారిని ప్రశ్నించాను. ఆయన నవ్వుతూ-'ఎద్దు మెడమీద కాడి తప్పించుకున్న తరువాత నక్కడ నిలవకుండా పారిపోతుంది. అనగా 'రణక్షేత్రమునుండి పారిపోయివచ్చావా?' అని అడిగా డన్నమాట' అన్నారు. తెలుగు నాటిలో నిట్టి సంప్రదాయసిద్ధములైన మడుపులయందలి అంతరార్థాలు పంతులుగారికి దెలిసినట్లు ఇతరులకు అంతగా దెలియనడం సాహసం కాదేమో.

రవస్తత్తరమైన ఘట్టమును చదువుతూండగానే "తాతయ్యగా రెక్కడున్నారు?" అంటూ నాలుగేళ్లవయస్సుంటుం దనుకుంటాను - లక్ష్మీనారాయణగారిమనుమడు ఎవ్వరినో చెంటపెట్టుకొని తాతగారిని వెదుకుకుంటూ మేమున్నచోటికి వచ్చాడు. 'రోజూ కనబడుతూన్న బామ్మ ఇక అక్కరలేదురా నీకు? తాతయ్యగారిని వెదకుతూ వచ్చావు?' అన్నారు లక్ష్మీబాయమ్మగారు. 'తాతయ్యగారు కావాలి నాకు. తాతయ్యగారు నిన్ననే కాదూ వచ్చారు జైలునుండి. అమ్మ తాతయ్యగారిని అన్నానికి తీసుకురమ్మన్నది! అన్నాడాబాలుడు. పోగలైనకన్నుబూ, నిడుపైనముక్కు, ముఖముమీదికి వచ్చిపడుతూ, కళ్లను కప్పివేస్తూ వింతసోయగమును కల్పిస్తున్న ముంగురులను వెనక్కుతలతాటిస్తూ ఎగరవేసుకుంటూ 'రండి తాతయ్యగారూ! పోదాం' అన్నాడు మనుమడు.

జాతికి ఇంతభిక్ష

ఆంధ్రుల అదృష్టవశమున లక్ష్మీనారాయణగారు రచిస్తూన్న తిక్కనచరిత్రయే ప్రచురింపబడేయెడల కొన్నివందల సంవత్సరాలకు పూర్వం మహాకవులు, సామంతులు, దండాధీశులు, మతకర్తలు, మహాపండితులు, విదుషీమణులు, వీరపత్నులు మున్నగువారితో నిండియుండి, సమస్తకళలకు ఆలవాలముగా నుండే నాటి తెలుగుసీమకు మహాశక్తిసంపన్నమగు మహోజ్జ్వలమగు వీరచరిత్రమును సృష్టియొనర్చిన తెలుగుజాతికిని, పతితమై నిర్వీర్యమై, నిస్తేజమై, నిరుత్సాహకరమైయున్న నేటి తెలుగుజాతికిని భూమ్యాకాశముల అంతరవు పొడగట్టుతూ, పునరుజ్జీవనప్రయత్నానికి పూనుకొని యున్నతస్థితిలోనికి రావడమునకైనా ప్రయత్నించడమునకు ఆవేదన, ఆవేగము, ఆతురత కలిగించుటకు ప్రోత్సాహపెట్టగలుగుతుం దే మో మనే యాశతో 'పంతులుగారూ! ఈ గ్రంథమింకా ముప్పై అధ్యాయాలు వ్రాస్తేనేగాని పూర్తి కాదంటూన్నారు. ముందుతుణంలో ఉచ్ఛ్వాసనిశ్వాసాలు మనవి కావు. వెంటనే గ్రంథం పూర్తిచేసి ఆంధ్రజాతికీ, ఆంధ్రసారస్వతానికీ ఇంతభిక్ష పెట్టండి!, అని వేడుకున్నాను.

'నేనుకూడా అప్రయత్నంమీదనే యున్నాను. ఎంతవరకు కొనసాగుతుందో. పిల్లవాడు తొందరపెడుతూన్నాడు ఇంటికి రమ్మని. భోజనానికి వేళయింది. మళ్లీ మరియొకప్పుడు కలుసుకుందామా' అంటూ తాతగారు మనుమడితో కూడా తరలారు. నేను నాబసకు బయలుదేరాను.

నర్తకి

[కథ]

"శాసుపో"

నిశాదేవి జ్యోతిర్జ్వలలో విఖ్యాతి చంద్రికలు కురిసే సమయాన మేలి ముసుగులాగే చంద్రుని ముఖారవిందమును మేఘశకలాకం కప్పివేసి యవనాంగనా నకసిని భావించింది. క్రమక్రమంగా వినోదలహరీ రసాన్ని ఆస్వాదించే సరోజాలు మూసుకోసాగినవి. ఆరామంలో ఒకమూల లయొహ్యూర్‌తో నిర్మింపబడిన లలితాసుందరివిగ్రహాన అలంకరింపబడిన ప్రసూనమాలికలు మాత్రమే శ్వేతకాంతులు చల్లుకున్నవి. తమస్సు క్షణక్షణ ప్రవర్ధమాన మైనా పాలిపోయిన వన్నెగల వస్త్రాన్ని ముసుకు పెట్టుకొంది. కీచకధ్వానాలతో నిశ్శబ్దం తొణికిసలాడుతున్నది. లాలిత్యముట్టిపడే ఎదటి సౌధా పరిభాగాల్లోనుంచి ఆకస్మికంగా వెలుగు వచ్చి, ఇట్టే కనబడి మాయమైంది.... నిశ్శబ్దం ... మధ్యమధ్య శకుంతముల స్వప్నాలాపాలు ప్రాణిజాతము ఇంకా లోకంలో అవశిష్టమేనని చెప్పుతున్నవి... వెలుగుజాడలను తదేకదీక్షతో పరిశీలిస్తూ వసేందిర ఏమో ఆలోచిస్తున్నది... ముగా లెన్నో వడివడిగా పరుగెత్తిపోతున్నా తృతీయనేత్రం కన్పించటం లేదు.... అడవిలో కాచిన వెన్నెల ఆనాటి రాత్రి. జ్వలించేతీవ లెన్నోసారులు జవాబిచ్చినవి. కనే దెవరు?... శిల్పమంతా విపరీత రుచు లీసే వేళలో వేసుకుక్క కనపడింది. చలనం...లేదు. ఏమో ఆలోచనలు చక్రారపంక్తిలాగా తిరుగుతున్నవి నిరధిష్ఠానలై.

మున్నాడుదయం పద్మం వికసించింది. ఏదో పనిమీద తిరుగుతూ, నిత్యం మధుపిపాసతో ఉండే భృంగం సమీపించి, దరహాసం చేసి, నిరీక్షించి, మూకముద్ర వేసి, మళ్లా వచ్చి దర్శనం చేసుకొంటూ నన్నట్లు కనుబొమలు సారించి వెళ్లిపోయింది... చంద్రికాలేఖల్లో వసేందిరను కోరినది గంధవహుడొక్కడే. తపనుని పాలనలో కోరినది ఆయనకిరణాలే. వాయువు ఉపపతిలాగా వచ్చి పొరభాలతో దేహాన్ని అలంకరించుకొని వచ్చి పద్మానికి సాష్టాంగనమస్కారం చేసినాడు. సిగ్గుతో దేవి తలవంచుకొన్నది. గాఢ పరిష్వంగం చేసికొని, ఇక వదలలేకపోయినాడు. కామోద్రిక్తుడైన సూర్యుడీలాటిమార్పు తన ప్రేయసిలో రావడం సహించ లేకపోయినాడు. నోన్నో విధాల అనునయించి చూశాడు... కాని ప్రయోజనం నిష్ఫలమైపోయింది. పవనుని నొడిలో తలపెట్టుకొని నిద్రపోవాలని తన వాంఛగా తెలియజేసింది.

సామదాన భేదాలకు తన ఉద్దేశ్యం నెరవేరలేదు. కోపించి దివాకరోపాధ్యాయుడు అశనిలాగా తన రౌద్ర హస్తాలను ప్రసారింపజేసి, ఆమెను బైదీగా చేయాలని సంకల్పించాడు. నవనీతకోమల, వెన్నలాగా పెరిగిన కన్యకు... ఆబాధ కొర్వలేక తనలో నిండ వరకే దాగియున్న తుహినాశ్రువులను జారవిడిచింది. ప్రియుడైన పవను డామె బాధ సహింపలేక అమాంతం లేవనెత్తుకుపోయినాడు. ప్రచండవేగంతో, మనస్కృతాశ్వాల పంక్తిమీదుగా స్వారీచేస్తూ పృథివీ ప్రతిష్ఠ శిరోజాలైన గిరిశ్రేణు లమీదుగా వెడలిపోతుం టే సుయోషిత్సాహచర్యం కుసరటం కష్టంగదా అనిపించింది. ఒకశిరోజ బంధనుంచి ఇంకొకచోటికి పోతూ పృష్ఠభాగాన ఉండటంచేత దర్శనీయకాలేదు. కనుక, తనను గౌరవించి మర్యాదచేయలే దని యెంచి అవదనప్రాంగణంలో ప్రాలిపోవాలనిపరుగెత్తిపోయింది ఆత్మేకుని పరిష్వంగంలోనే. ప్రథమం కనబడిన ప్రియుడింకా వెంటతరుముకునే వస్తున్నాడు. ఎన్నిదేశాలు తిరిగినా అతనిదారినుండి తప్పించుకోలేకపోయింది. చివరకు దయార్ద్రుడైన పవనుడు క్రమంగా కటువుగా మారసాగినాడు. మెలమెల్లగా వదలివేసి అనుభూతిరహితుడుకాగానే తృణశయ్యమీద వృక్షచ్ఛాయలో సుషుప్తురాలైనది.

సామ్మసిలిపోయినశరీరం ... నిదాఘోపమితజ్వాలలు... హరితత్వాన్ని కోలుపోయినపర్ణాలు... కీర్ణపరిసరప్రాంతభూములు. నవలాకీగా, లేజవ్వనంలో, విలాసాభినయంచేస్తూ చెంతకు వచ్చినది యోషిత. శిరీషమృగుకరాంగుళులతో పద్మమును చేరినది. మధ్యమాంగుళాలతో లేవనెత్తి ఆఘ్రాణించి ముద్దుపెట్టుకున్నది... స్వజీవితమునంతా బహిఃప్రపంచంలో వ్యక్తీకరించినదా ప్రసూనకన్యక అన్నట్లు నిట్టూర్పు నిగిడించి, లలితాచక్రంలోని బిందువులాగా తన అరచేతిలో అలంకరించుకొని బయలుదేరింది. సహచారిణి ఇన్నాళ్లకు దొరికిం దన్నట్లు సగంతెరచుకొన్న కళ్లతో క్రీగంటితో ఆప్తురాలిని ఆలకించింది. రమ్యకాషాయవల్కలాలాంఛితమై, కుంకుమద్రవలిప్తాంగకోమలమై అపూర్వానందంతో సఖితో కలసి దేవతామందిరం ప్రవేశించినది.

అనుదినము ఆచార్యుని ఇంటికి పోయి నర్తనాభ్యాసము చేసే అలవాటాకన్యకకు; నాట్యమే అతనికి ప్రియురాలు. తన ప్రేయసిచే పోషింపబడి యశశ్చంద్రికల పర్వేవారే తన శిష్యులు. విషాదరేఖలు మేఘశకలాకక్రిందుగా నిదిధ్యాసనద్వారానే ఆమెలో కనుపించేరీతిగా ఉన్నా ఆచార్యుడు తిలకించేవాడు ప్రతిదినమున్నూ. అవ్యాజమైన ప్రేమ అంకురించింది...ఆనా డీపద్మనీపరిక్షేప్తితమైన వేణీబంధంతో నాట్యానికి వచ్చింది. ప్రాథమికపాఠాన్ని ఆనాడే ఆకసుమంకూడా నేర్చుకోసాగింది...చక్కకు డైనాడు గురువు. ప్రకృతికూడా తన నాట్యవేదానికి దాసోహమని వశంవర్తి ఔతుం దని అప్పుడే గ్రహించాడు ... శిష్యురాలిమీద వాత్సల్య సుధికమైనది...

శ్వేతవసనాంతో, సైసర్గికరూపసంపదతో, స్థిరంగా ఒక్కక్షణమైనా నిలువకుండా పరువెత్తిపోతూ నర్తనం చేస్తూంటే తనచేతిని అనుకరించేది పద్మిని. ఉషోదయముగా కనిపించే దీపింగిమం గురువుకు. నర్తనాధిదేవతనుగా నీమెను గ్రహించి ఇక చెప్పవలసిదేమీ లేదని రోజూ తదేకదీక్షతో ఆ అభిమానాన్నే ఆప్యాయనానంగా ఆలకించేవాడు. ఒకరోజు సాయంత్రం దీప్యత్కళాలాపములు చేస్తూ, దైన్యం ముఖాన గోచరిస్తూ శిష్యురాలు ప్రవేశించింది. ఏమో చెప్పవలె ననుకొన్నది. మాట రాలేదు. యథాప్రకారం నర్తనం చేస్తూ కాలయాపనం చేస్తున్నది. పద్మిని ఆవేగాన్ని అనుకరించేశక్తి లేక నర్తకి జారుజడలోనుంచి క్రిందకు రాలింది. అశ్రుకణము దొర్లింది...లేవనిత్తి కళ్ళ కద్దుకొని మామూలుగా ధరించినది. నర్తన మాగిపోయినది. గురువు తొణికిపోయినాడు.

"అమ్మాయీ, ఇదుగో ఆముసుగు కొంచెం పైకి తీయాలి. ముఖాన పడుతున్నది. ముంగురుల ముచ్చట్లకు అడ్డుతగిలితే నాట్యం పరిగా రాదు. శ్వేతఛత్రంలాగా...అలాగా పైకెత్తి పుచ్చుకొని అభినయం చేయాలి. ...అంతే. సరిగ్గా కుదిరింది. తెల్లనిపూలమీద చిత్రించబడిన శిల్పంలాగా ఉన్నావు. విద్యుల్లతలు జ్యోతిని నిలబెట్టినవి...అపవర్గు. ఇంకా ధింగిమం పూర్తికాలేదు."

"గురూజీ..."

"సంగీతనినదాలు, లయ, నీనాట్యం కోసం మెదురుచూస్తున్నవి—వాటి ఆహ్వానాన్ని అపివేయవద్దు. కానీ, కానీ."

"గురూజీ..."

"ప్రకృతిలో పరిమళించే సుకుమారమైన గానం నీ వింకా నాట్యంలోనే ఉన్నావనే భ్రమతో ముందుకు సాగిపోతున్నది. చంచల నర్తనాగీతికలు జ్వలించే మానసాలను విస్మరించకు."

"గురూజీ, మాటాట వినరూ?"

"జ్యోతిర్జ్వలకు చలింపజేయ నమ్మాయీ? నీ నాట్యం చూస్తే స్వర్గవాసిని నేనేనని మురిసిపోతాను."

"గురూజీ, గురూజీ, ఈధింగిమం నాకు పూర్తిగా రాలేదు. దయయుంచి ఎలా చేయాలో చెప్పరూ ?"

"అదేమమ్మా, అలా అంటావు. నీకీ నాట్యంలో పరిపూర్ణపాండిత్య వచ్చిందిగా ఇక నాకు దక్షిణ ఇవ్వాలి."

"అంతా అయోమయంగా ఉన్నది, గురూజీ..."

"దక్షిణరోజును సాధ్యమైనంతవరకు దూరంగానే ఉంచేయాలని ప్రయత్నిస్తున్నా; ఇవాళే నా మనోభావాలను బంధించలేకపోయినాను."

"గురూజీ, నామాట వినండి. ఇంకా నాకు నర్తనంలో ప్రాథమిక విషయాలు గూడా తెలియవే, మీ రిలా అంటున్నారు. నాజీవితసర్వస్వాన్ని ఈకళకే వినియోగించ నిశ్చయించాను. సరిగా నేర్పరూ?"

"నా హృదయమంతా నీకే అప్పగించినా విద్యనుకూడా నీవశవర్తిగా చేశాను. చేటి కీకళలో నీవు ఉపాధ్యాయినివి. నేను శిష్యుడను "అద్యప్రభృత్యవనతాంగి తవాస్మి దాసః."

"....."

"అయ్యో, అయ్యో, అదేమి టానికృతి! ...కారణ మేమిటి? ఒక్కసారి నా కన్నుల పండువుగా నాట్యం చేయవూ...అలాపోతావేమి? త్వరలో రావాలి. వస్తావుకదూ? తర్వాతిధింగిమం నేర్పుతాను ... గాన ప్రియవైన నీకు, శిల్పశాస్త్రము నెరిగిన నాకు నర్తనంతోనే స్నేహం ప్రారంభమైంది ... అమ్మాయీ, అమ్మాయీ, ... ఈవేమ మేమిటి ?"

"నేటికి నృత్యమైపోయింది. ఇక సెలవు, గురూజీ."

"అనుదినమూ అలస్యమైనా గణించకుండా ఈ గృహప్రాంగణంలో నీ సోదరులతో కలసి నాట్యశ్రీలాగా మెలగే నువ్వే వేళకాకముందే వెళ్తానంటే చెప్పేదేమున్నది?"

"కళకు నియమపూర్వకమైన వేళలంటూ ఉంటాయా గురూజీ."

"ఆవేశబద్ధమైనా తత్త్వికానికి సామర్థ్యం సంపాదించుకోవాలని యెంచితే ప్రథమసోపానం నియమమే."

"నియమాల నతిక్రమణాలా?"

"అవును."

"మరి నాకీమధ్య నూతన ధింగిమం చెప్పలేదు. నే నేనియమాన్ని దాటిపోయినానో సెలవిస్తారూ?

"....."

"ప్రతిరోజూ పాఠవేళంతోనే అభినయం చేయిస్తూ, నర్తనంలో నాకు ప్రవీణత వచ్చిం దన్నారుగదూ. ఇక స్నాతకురాలనై కళాజ్యోతిని వర్షిస్తాను. పునర్దర్శనానికి అనుజ్ఞ ఈయరు; గురూజీ?"

"వెళ్ళేపక్షంలో పద్మమును నాకివ్వవలసిం దని ప్రార్థన."

"....."

"నీతోపాటు పద్మంకూడా నాదగ్గర నాట్య మభ్యసించింది. ఆమెకింకా నేర్చవలె నని అనుకొంటున్నాను. ఎవరి ఉండేవేళ నేనే మాడుదు[రి]



"జ్యోతిర్జ్వలకు చలింపజేయ నమ్మాయీ? నీ నాట్యం చూస్తే స్వర్గవాసిని నేనేనని మురిసిపోతాను."

"గురూజీ, గురూజీ, ఈధింగిమం నాకు పూర్తిగా రాలేదు. దయయుంచి ఎలా చేయాలో చెప్పరూ ?"

"అదేమమ్మా, అలా అంటావు. నీకీ నాట్యంలో పరిపూర్ణపాండిత్య వచ్చిందిగా ఇక నాకు దక్షిణ ఇవ్వాలి."

"అంతా అయోమయంగా ఉన్నది, గురూజీ..."

"దక్షిణరోజును సాధ్యమైనంతవరకు దూరంగానే ఉంచేయాలని ప్రయత్నిస్తున్నా; ఇవాళే నా మనోభావాలను బంధించలేకపోయినాను."

"గురూజీ, నామాట వినండి. ఇంకా నాకు నర్తనంలో ప్రాథమిక విషయాలు గూడా తెలియవే, మీ రిలా అంటున్నారు. నాజీవితసర్వస్వాన్ని ఈకళకే వినియోగించ నిశ్చయించాను. సరిగా నేర్పరూ?"

"నా హృదయమంతా నీకే అప్పగించినా విద్యనుకూడా నీవశవర్తిగా చేశాను. చేటి కీకళలో నీవు ఉపాధ్యాయినివి. నేను శిష్యుడను "అద్యప్రభృత్యవనతాంగి తవాస్మి దాసః."

"....."

"అయ్యో, అయ్యో, అదేమి టానికృతి! ...కారణ మేమిటి? ఒక్కసారి నా కన్నుల పండువుగా నాట్యం చేయవూ...అలాపోతావేమి? త్వరలో రావాలి. వస్తావుకదూ? తర్వాతిధింగిమం నేర్పుతాను ... గాన ప్రియవైన నీకు, శిల్పశాస్త్రము నెరిగిన నాకు నర్తనంతోనే స్నేహం ప్రారంభమైంది ... అమ్మాయీ, అమ్మాయీ, ... ఈవేమ మేమిటి ?"

"నేటికి నృత్యమైపోయింది. ఇక సెలవు, గురూజీ."

"అనుదినమూ అలస్యమైనా గణించకుండా ఈ గృహప్రాంగణంలో నీ సోదరులతో కలసి నాట్యశ్రీలాగా మెలగే నువ్వే వేళకాకముందే వెళ్తానంటే చెప్పేదేమున్నది?"

"కళకు నియమపూర్వకమైన వేళలంటూ ఉంటాయా గురూజీ."

"ఆవేశబద్ధమైనా తత్త్వికానికి సామర్థ్యం సంపాదించుకోవాలని యెంచితే ప్రథమసోపానం నియమమే."

"నియమాల నతిక్రమణాలా?"

"అవును."

"మరి నాకీమధ్య నూతన ధింగిమం చెప్పలేదు. నే నేనియమాన్ని దాటిపోయినానో సెలవిస్తారూ?

"....."

"ప్రతిరోజూ పాఠవేళంతోనే అభినయం చేయిస్తూ, నర్తనంలో నాకు ప్రవీణత వచ్చిం దన్నారుగదూ. ఇక స్నాతకురాలనై కళాజ్యోతిని వర్షిస్తాను. పునర్దర్శనానికి అనుజ్ఞ ఈయరు; గురూజీ?"

"వెళ్ళేపక్షంలో పద్మమును నాకివ్వవలసిం దని ప్రార్థన."

"....."

"నీతోపాటు పద్మంకూడా నాదగ్గర నాట్య మభ్యసించింది. ఆమెకింకా నేర్చవలె నని అనుకొంటున్నాను. ఎవరి ఉండేవేళ నేనే మాడుదు[రి]

"లేదు ... ప్రసూనరాజ్ఞీ! నాట్యధింగిమం మంటే ఎంతో ఇష్టం."

"చెలిని వదలిపెట్టి ఉండలేను. తుదతవ్యురాలను..."

"పద్మినితో బాటు నీవుకూడా నేర్చుకోవచ్చుగా."

"ప్రాథమికశిక్షణ ఈవరకే లభించిందిగా, గురూజీ."

"పద్మిని నాకోరిక...ఎలాగైనా..."

శిష్యురాలు శోకదంధహ్యమానహృదయంతో ప్రసూనకన్యను పరిమళవతినిగా ఆచార్యునికి అప్పగించి పునర్దర్శనం త్వరలో నని చెప్పి అనుజ్ఞ తీసికొని అరిగిన

వారఫలాలు

దైవజ్ఞులు శ్రీరావినూతల ఆంజనేయులు

సెప్టెంబరు 27-తేదీ అక్టో॥ 3-తేదీ వ॥

[లగ్నగ్రహములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నములనుసరించి గ్రహించుచుంటి. దశాధిపతుల ననుసరించి ఫలితములు మారవచును గాన వరసు ప్రమాణములుగ నెంచరాదు.]

గ్రహస్థితి

రవి, బుధులు (కన్య), చంద్రుడు, (సింహ, కన్య, తులలు), గురువు (కటకం), శుక్రుడు (సింహం), కుజుడు (వృషభం), శని (మిథునం), 27. శుక్ర చంద్ర 29 సూర్య, చంద్ర (ఏకాంశ.)

ధరలు

గ్రహబలవీక్షణముల ననుసరించి వ్రాయబడినవి. అనుసరణీయములు కావు)

పట్టు, ప్రత్తి, (నూలు)

పట్టు నిలకడగనుండును. ప్రత్తిఅమ్ముటలాభకరము. మూడువారములలో ప్రత్తి, వస్త్రములధరలు తగ్గు అవకాశములు కలవు. ఈవారములో కొద్దివారలతో స్థిరముగ నుండును.

బంగారు - వెండి

30 వరకు సల్పబోత్సాహము నొందును. 1 నుండి కొంతచలామణి తగ్గు అవకాశములు కలవు.

వాటాలు

చలామణి స్వల్పవారలతో స్థిరముగ నుండును.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొట్లుధాన్యములు (వరి, గోధుమ మొ॥) నిలచియుండును. కారపువస్తువులు మిర్చి మొ॥ కొంచెము ప్రోత్సాహకరము. మూనె ధాన్యములు (వేరుశనగ మొ॥) కొంచెము ప్రోత్సాహము తగ్గును. మసాలావస్తువులకు త్వరలో కరవు కలుగును.

వర్షము

మధ్యరాత్రులయందు ఖండవృష్టి కలుగును.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో మొత్తంమీద ప్రోత్సాహకరంగానే యుంటుంది. చాలాకాలంగా కూడియున్న వ్రాతలూ, నిలచియున్న పరిష్కారాలూ ముగించుకో కలుగుతారు. ఆర్థికంగా చిక్కులు వదలవుకాని, మనోనిబ్బరంతో పరిస్థితులుదిద్దుకో కలుగుతారు. శక్తికి మించినపరిశ్రమ ఏమీ చేయకండి. మీ ఊహలను కార్యక్రమంలో వుంచి పరిశీలించడానికి ఈవారం బాగుంటుంది. 2 ప్రయాణాంశ.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈవారంలో మీ ఆర్థికస్థితి మేలుగా వున్నా మనస్సు స్థిమితంగా వుండదు. శరీరసౌఖ్యంకూడా కొంత తగ్గుతుంది. వృత్తి వ్యాపారాల్లో కలిగే అవకాశాలు సకాలంలో వినియోగించుకో లేకపోతారు. భారీ వ్యాపారాలు మేమీ తలపెట్టవద్దు. కోర్టు వ్యవహారాలూ, ప్రతికక్షులతో రాజీప్రయత్నాలూ వారాంతంలో లాభకరం. స్పెక్యులేషన్ మానండి. 28, 29 సేవకుల చర్యపై సందేహం. 2, 3. శుభవార్త.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో మీ వృత్తి వ్యాపారాలు అనుకున్నట్లు సాగుతై అనుకోడానికి లేదు. మొగమాటానికి పోయారంటే లేనిపోని బాధ్యతలు పైనబడుతై. కుటుంబస్థితి మేలుగానేయుంటుంది. సాటివారితో అభిప్రాయభేదాలు కలిగి సర్దుబాటు అవుతై. ప్రయాణాంశ 30 తర్వాత నెరవేరదు. 27 శుభవార్త. 3. అపరిచితులతో వాగ్వాదం. 4

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో వృత్తి వ్యాపారాలూ, ఉద్యోగం యథాప్రకారం సాగినా మనస్సుకు స్థిమితం ఎక్కువగని కలుగుతుంది. భారీ వ్యాపారం సాగించాలనీ, కీర్తిదాయకం అయ్యే గొప్ప ప్రయత్నం ఏదైనా చేయాలనీ సంకల్పం కలుగుతుంది. కుటుంబస్థితి ఉత్తమంగా వుంటుంది. ప్రయాణం సాగదు. కళకు, విలాసాలకూ వెచ్చిస్తారు. 23.30. ముఖ్యకార్యముగింపులకు లాభకరం.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో మీరు ముఖ్యకార్యాల్లో తీరుబడిలేకుండా యుండడానికీ, విశ్రాంతి అవసరం అయినా పొందలేక పోడానికీ వీలుంటుంది.

క్లిష్టస్థితుల్లో మిత్రవర్గం అపుగా వుంటారు. మీదర్పాన్నీ, దాక్షిణ్యాన్ని సక్రమంగా ప్రయోగించి ఏలుకుందికి ఆపుగా వుండకలిగిన వారు మీరే! ప్రయాణం 30 తర్వాతసాగదు. ముఖ్యకార్యముగింపుకూ, నూతనయత్నానికీ వారం అంతా బాగానే యుంది.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో మీపరిస్థితులను చక్కగా గమనిస్తే చిత్రంగా కన్పిస్తై. మనస్సుకు శాంతిమాత్రం కలుగదు. భోజనశయన సౌఖ్యంకూడా తృప్తికరంగా సాగదు. కుటుంబఖర్చులలో ఆదాయాన్ని పోలిస్తే ఏమీ సరిపోదు. అయినా దర్జాగా దర్పంగా నడుచుకుంటారు. శుభప్రస్తావనలో ఉత్తరాలువస్తై. ప్రయాణం 30 వరకూలాభకరం. ముఖ్యకార్యక్రమం ఆలోపుగా ముగించండి.

తుల

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

అష్టమంలో అంగారకుడివల్ల మీ కేమీ కష్టం కలుగదు. విధిలేక దర్జాకుమాత్రం ఖర్చులు తెచ్చి పెడుతూయుంటారు.

ఈవారంలో ఆదాయం, ఆరోగ్యం బాగా వుంటుంది. ప్రయాణం వారాంతంలో లాభకరం. ఉత్తరోత్తరా లాభాలు కూర్చేదానికి యత్నాలు నెమ్మదిగా సాగుతై. వృత్తి, ప్రోత్సాహకరంగా వుంటుంది. ఉత్తరప్రత్యుత్తరాలు ఎక్కువగా సాగుతై. నూతనయత్నం, ముఖ్యపరిష్కారాలూ 28, 29,30 ల్లో మాత్రం తలపెట్టవద్దు.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

ఈవారంలో కుటుంబంలో వాగ్వాదం కలగడానికీ, లేక అనవసర భయకారణాలు ఏర్పడడానికీ వీలుంటుంది. వృత్తి వ్యాపారాల్లో ఆదాయం క్రమేణా హెచ్చుతుంది. ప్రయాణం అవసరమని తోస్తేనే బయలుదేరండి. శుభసంకల్పాలుచేస్తారు. వ్యాపారంలో భారీప్రయత్నాలు, స్పెక్యులేషన్ తలపెట్టవద్దు. 28 తృప్తి, శుభవార్త.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా).

ఈవారంలో ఆరోగ్య, ఆర్థికస్థితులు ఎంత ప్రోత్సాహకరంగా వున్నా మనస్సు స్థిమితంగా వుండదు. వృత్తి వ్యాపారాల్లో, ఉద్యోగంలో మనస్సు నిలువదు. కుటుంబంలో అభిప్రాయభేదాలు త్వరలో సూచనలేమీ లేవు. ఓర్పుతో కాలం గడపండి. ఆకస్మికచింతకూ, పుస్తకపఠనానికీ విఘ్నం కలుగుతుంది. నూతనయత్నం 30 తర్వాత శుభము.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

ఈ వారంలో మీ వృత్తి వ్యాపారాల్లో, కుటుంబంలో చెప్పతగ్గ మార్పులేమీ కన్పించవు. కార్యసాధనకు మిత్రులు ఉపయోగిస్తారు. కృషివాణిజ్యాలు లాభకరంగా వుంటవి. ప్రయాణం అనారోగ్యంవల్ల సాగదు. పిల్లలకు జలుబుబాధ, జ్వరం కొంత శ్రమ కలిగించవచ్చు. భక్తి, పుణ్యకార్యచింతనలు చేస్తారు 2.3 శుభవార్త.

కుంభం

(ధనిష్ఠ 3.4 పాదాలు, శతభిషం, పూర్వభాద్ర 1. 2. 3. పాదాలు)

ఉత్తరోత్తరా ఆర్థికంగా కానీ, ఆరోగ్యకరంగా కానీ, ఒత్తిడీ, శ్రమా కలిగే సూచనలున్నై. దైవాన్ని నమ్మి మీమీ కార్యక్రమంలో మునిగిపోండి. అన్నీ సర్దుబాటు అవుతై.

ఈవారంలో కార్యక్రమం సరిగా నడువదు. అయినా క్రొత్తభాగ్యత లేమీ కలకుండా చూచుకుంటే కొంత మేలు కలుగుతుంది. ప్రయాణం. 27 లాభకరం. వృత్తివ్యాపారాలూ, ఉద్యోగం సామాన్యంగా నడుస్తవి.

మీనం

(పూర్వభాద్ర 4 పాదం ఉత్తరభాద్ర, రేవతి)

ఈవారంలో ముఖ్య కార్యక్రమం అంతా 30 లోపుగానే ముగించుకోండి. వృత్తి వ్యాపారాల్లో వారాంతంలో పొరపాట్లకూ, ఆరోగ్యభంగానికీ, శ్రమకూ వీలుంది. ఆరోగ్య ఆర్థికస్థితుల్లో లోటుండదు. ఉద్యోగంలో పైవారి ఆదరణ కలుగుతుంది కాని లాభం ఉండదు. కోర్టు వ్యవహారాలు, స్థిరాస్తి పరిష్కారాలూ ఇంకోవారానికి మార్చుకుంటే మేలు. 29, 30 ప్రయాణం. శుభవార్త.

నరములపటుత్వమునకు మెహతాకంపెనీవారి
భాస్వర తైలము
(పైపూతకు)
శరీరములో ఏభాగమునందున్న నొప్పులనైనను నిర్మూలించు దివ్యౌషధము. ధాతుపుష్టికి దీనిని పైపూతకువాడి, మర్దనచేసిన క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చును.
K. S. MEHTA & CO.,
Chemists & Druggists,
234, China Bazar, MADRAS



దాదా అండ్ కో., సి. టి. మద్రాసు.

ఔత్తరాహికసంగీతం

మద్రాస్ రేడియో కృషి

మద్రాసు రేడియోవారు కర్ణాటకసంగీతంతోబాటు కథాచిత్రగానాలనూ, శాస్త్రీయమైన ఔత్తరాహిక సంగీతాన్ని ప్రోత్సహిస్తూవుండటం ప్రశంసనీయమే. ఔత్తరాహులు కర్ణాటకుల యొక్కా, దాక్షిణాత్యులు ఔత్తరాహికుల యొక్కా సంగీతసంప్రదాయములనూ, ఘనులనూ, భంగిమలనూ, విన్యాసములనూ, విధానాలనూ పరస్పరం ఆకళింపుచేసుకొని ఒకసంప్రదాయమందలి మంచిని రెండవవారు గ్రహించి ఈవిధంగా ఉభయులూ, తమతమ గానకళను అభివృద్ధిచేసుకోటానికీ, ఆకర్షణీయంగా చేసుకోటానికీ, అవకాశాలు వుండటం సంగీతప్రియులంతా కోరదగినదే.

పూర్వకాలంలో సంగీతకళయందారితేరిన విద్వాంసులనేకులు ఈవిధంగా ఇతరసంప్రదాయాల్లో వున్న ఉత్తమలక్షణాలను తాము అవలంబించి కళాభివృద్ధికి తోడ్పడ్డారు. భారతీయ సంగీతకళ పునరుజ్జీవనం చెందవలసియున్న ఈరోజుల్లో తిరిగీ ఇలాంటిసమ్మేళనం జరగటం చాలా అవసరం. ఇందుకు రేడియో విశేషంగా తోడ్పడగలదు.

ఈదృష్టితో చూసేట్టయితే మద్రాసు రేడియోవారు ఉత్తమమైన, సంప్రదాయశుద్ధమైన ఔత్తరాహికసంగీతానికి ఇప్పటికంటే ఇంకా కొంచెం ఎక్కువ అవకాశం ఇవ్వటం కూడా వాంఛనీయమే అవుతుంది. ఇదేవిధంగా ఉత్తరదేశస్థులు కూడా దాక్షిణాత్యసంగీతాన్ని గురించి వారి శ్రోతలలో ఎక్కువశ్రద్ధను, అభిరుచిని కలగచేయటం అవసరం. తక్కినరాష్ట్రముల వారికంటే ప్రస్తుతం మద్రాసుకేంద్రవారు ఉత్తరదేశసంగీతానికి ఎక్కువ అవకాశం ఇస్తున్నారని నే నంగీకరిస్తాను. ఇందుకువారిని అభినందించవలసిందే. ఐతే ఔత్తరాహిక సంగీతానికి ప్రస్తుతం మనరేడియోలో జరుగుతూన్న ఆదరణ సవ్యంగానూ, సక్రమంగానూ, విచక్షణా పూర్వకంగానూ లేదని మాత్రం చెప్పకతప్పదు.

సుమారొక నెలరోజుల క్రిందట జయపూర్ నివాసి-ఆముసలాయన పరమ్యూ, పేరేమిటో నాకు ఇప్పుడు స్ఫురణకు రావటంలేదు, ఔత్తరాహికులలో సంగీత సమ్రాట్టనదగిన అల్లాదియాఖాన్ గారి శిష్యుడట- అతడిపాట వింటానికి ఎంతో కుతూహలపడ్డాను. అతడు పాడింది 20 నిమిషాలే ఐనా ఆ స్వల్ప వ్యవధిలోనే అతనిపోకడలు అతడు ఘనవిద్వాంసు డని చెప్పకనే చెప్పమండెను. కాని ఆ ఇరవై నిముషాలలో అతడు నాలుగు రాగాల్లో నాలుగుకీర్తనలు పాడవలసివచ్చినందుచేత ఏరాగాన్నీ గాని సమగ్రంగా ఆలాపించి తృప్తిగా పాడటానికి పిల్లేకపోయింది అంతే గాదు. అతనిగాత్రం పాటునపడి, శ్రుతిలో మేళవించి రక్తికట్టటానికే పదినిముషాలుపైగా పట్టింది. ఎంతటి ఘనవిద్వాంసులకైనా గాత్రం పాటుకురావటానికి ఈ మాత్రం అవకాశం అవసరమేనని అనుభవజ్ఞులకు తెలియనివిషయం కాదు. తక్కిన పదినిముషాలు పూర్తయ్యేటప్పటికి అతని కచ్చేరీకూడా అంతమైంది. నావలెనే ఆనాడు ఆవిద్వాంసునిపాట వినవలెనని ఉత్సహించి వచ్చిన శ్రోతలకు అనేకులకు ఇలాంటి ఆశాభంగమే ప్రాప్తమైంది. ఆవిద్వాంసుడికిగాని, బహుధా శ్రమించి అత డార్జించుకొన్న అతడి విద్యకుగాని ఏమాత్రం న్యాయం కలగచేయాలన్నా ఒకగంటో, కనీసం అరగంటైనా అవకాశం ఇచ్చివుండవలసింది. ఇదేవిధంగా ఇటీవల బందేఖాన్ అను వారి యొక్క సారంగివాద్యను విషయంలోనూ విచక్షణలేనిలోపం చక్కగా వెల్లడైంది. సారంగిపైన నాడు ఆవిద్వాంసుడు మాల్ శ్రీ ముందలైన అపూర్వరాగాలను కొన్నింటిని ప్రదర్శించి వినిపించాడు. కాని ఇతనుకూడా ఇరవై నిముషముల వ్యవధిలోనే మూడు నాలుగు రాగములను ప్రదర్శించటం సంభవించినందున సంపూర్ణంగా ఏఒక్కరాగాన్నీ గాని విస్తరించి వాయించటానికి అవకాశం లేకపోయింది.

రెండవది, మద్రాసురేడియోలో ఔత్తరాహికసంగీతాన్ని ప్రదర్శించ గలిగిన ప్రవీణులను పక్కవాద్యగాళ్లెవరూ లేరు ఇందువల్లగూడా ఉత్తరదేశసంగీతానికి, ఆ విద్య నభ్యసించిన సంగీతజ్ఞులకూ గొప్ప అన్యాయం జరుగుతున్నది. ఎంతటి కొమ్ములు తిరిగిన విద్వాంసుడైనా తగిన పక్కవాద్యములు లేనప్పుడు అతనిపాట రాణించదన్న విషయం ప్రతివారికీ తెలిసినదే. అసమర్థులైన పక్కవాద్యగాళ్లను పెట్టుకొని తన విద్యను ప్రదర్శించ బూనినట్టయితే అతడు పరిహాసపాత్రుడు కాక తప్పరు. ఇందుకు ఒక్క నిదర్శనం చూపిస్తాను. నుమారొక పక్షముక్రిందట, సి. హెచ్ భీమశంకరరావు అను ఒక ఆంధ్రుడే హిందుస్థానీసంగీతాన్ని రేడియోద్వారా వినిపించాడు. ఈయువకుడు పునానగరంలో వినాయకరావుపట్వర్ధన్ గారివద్ద కొన్ని సంవత్సరాలు ఔత్తరాహికసంగీతాన్ని కటుబాటుగా అభ్యసించి సుశిక్షితులైన ముగ్గురు ఆంధ్రయువకులలో ఒకరని నే నెరుగుదును. రెండు మూడు గంటలు ఏకబిగిని అవలీలగా పాడి సభ్యులచే బాగుబాగనిపించే శక్తికలదితనికి. ఇట్టగాయకుడు ఆనాడు రేడియోలో పాడినపాట, నాకేగాదు, అంతకు పూర్వం ఇతనిపాట విన్నప్రతివారికీ ఆశ్చర్యం కలగచేసింది. ఆనాడు ఈగాయకుని కార్యక్రమం అసంతృప్తికరంగా వుండటానికి కారణం ఇతనికి తోడైన పక్కవాద్యాలు రెండూ పనికిమాలినవి వుండటమే. తంత్రీ వాద్యం అసలు వున్నట్లే అనిపించలేదు సరిగదా, వినిపించిన ఏ క్షణమో పాటకు కోసెడంలో వుండేది. ఇక తబలావిషయం. హిందుస్థానీపాటకులు తాళానికి తబలాపైనే ఆధారపడి పాడుతా రనేది పసిపిల్లవాడికికూడా తెలిసినవిషయం. కర్ణాటకవిద్వాంసులవలె వీరు ప్రత్యేకించి తాళంవేసుకుంటూపాడరు. అందుచేత తబలా చేకా హిందూస్థానీపాటకు అనివార్యం. కాని ఆరోజున పాపమాగాయకుడు హిందూస్థానీ తాళస్వరూపమేమిటో కూడా తెలియని మార్దంగికుని పొత్తువల్ల పడిన అవస్థ వర్ణించటానికి అలవికాదు. తమ జీవితం యావత్తూ ధారపోసి విద్య నార్జించి, చివరకు అవకాశం లభించినప్పుడు ఈ విధంగా తమ అసమర్థతవల్ల కాక, ఇతరుల అశ్రద్ధవల్ల లేక అజ్ఞానంవల్ల భంగపాటు చెందినవారిస్థితి నిజంగా దయనీయమైనది. కళాభివృద్ధిని ఆశించే బుద్ధిమంతు లెవ్వరూ దీనిని సహించరాదు. రేడియోవారు ఈలోపాలను సవరించి సంగీతకళను నిజమైన సేవ చేస్తారనినమ్ముతున్నాను.

'ఆనంద'

నర్తకి

(7-వ పేజీ తరువాయి)

ప్రవాదం బయలుదేరింది. జనాపవాదమంతా "ప్రతిమను పెండ్లాడటమూ. పెనుకటిరోజుల్లో పిగ్మాలియన్ అనేశిల్పి గలేషియాను చేసికొన్నాడనే గాథను సత్యమని ఋజువు చేస్తారేమిటి?"

"ఎంతమంది భక్తులు తమతమ యిష్టదైవతాలని చేసికోలేదు?"

"మరీవివాహానికి శుభలేఖలు కూడా ఎందుకు?"

"తత్సాక్షీకంగా చేసికొంటేనే నిత్యం సాయంసమయాన ప్రతిమను పరిష్వజించి, చుంబించి యథేచ్ఛగా స్వకీయ వ్యాపారాలను చేసికోవచ్చునట. లేకపోతే పరస్త్రీతోటి పొత్తే ఔతుందిగా."అని పరిపరివిధాలగా యెంచితే ఆయనకేకొరత లేకుండా ఆతిథిసత్కారాలను మనమే కృతజ్ఞతవ్యక్తమయ్యేలాగా మనమే నిర్వర్తించాలి "అని శిష్యబృందం ఉబలాటపడ్డది. సోదరీవివాహానికి సర్వదా సహాయంచేయటానికి బద్ధకంకణులువావారు.

* * *

"అది శిలావిగ్రహమేనా? కాదు, నన్నుబోలిన ఎవరోవ్యక్తిని చూచి నేనేనని భ్రమించి గురూజీవివాహంచేసికొన్నారు... ఎంతనేపు ఆనాట్యభంగిమం?...వారికీ అభినయమంటే ఆరోజుల్లో ఎంతో సరదాగా ఉండేది. నాకిది ఒక్కటే చెప్పివారు.... నిజంగా వ్యక్తి ఐతే ఎంతకాలమలా ఉండగలదు? అలా అంతచక్కగా, తొట్రుపాటు లేమీ కలుగకుండేటట్లు నేర్పినారే మో! గురూజీకి ఏ పిచ్చిపట్టితే అదే. అందులో పూర్ణతవచ్చేదాకా వదలరు ... హరితకుసుమాలామెచేణి బంధానికంత ముద్దులు కురిస్తున్నవి ... పద్మిని అలాగా చెక్కుచెదరకుండా నిల్చిపోయిందే! నిజంగా నాచేలేనా అది?...లేకపోతే ... అది కూడా శిల్పమా? ఆశాజ్యోతి అంతటా అలముటించేలాగా ఆప్తబకమేమో వికారాన్ని తెస్తున్నది...కాదు, కాదు. ఆమె నిజంగా శిలాప్రతిమే. నన్ను వివాహ మాడటానికి వీలుకలుగకపోయినందులకు ఈపన్నాగంతో నన్ను జయించారు. కాని వివాహానంతర జీవనానికి, కళకూ అంతరాయం కలగదూ? రెండూ ఎలా సాధ్యమౌతవి? పాపము గురూజీకి ఈఅవస్థ అనివార్యమైపోయింది. ఆయన దర్శనం లభించగుగదా! కనబడితే ఏమని శోపగించుతారో? ఏమని నూట్లాడబలం?... ఆనర్తనాస్వరూపం నిజంగా వాంఛనీయం. కాని ఆమేలీయుసుసు ... ఆపద్మిని" అని శిష్యురాలు ఆలోచిస్తుండంగా వెనక నిశ్శబ్దంగా గురూజీ వస్తున్నాడు. తన నూతన దారదైన శిలాప్రతిమను చూడలేదు. ప్రాచీన శిష్యురాలిని జూచి ఆమే ఆవిగ్రహ మని భావించి సయిపిస్తున్నారు. ఆమె పరధ్యానంతో శిలాప్రతిమవంకనేసి తదేకదీక్షతో చూస్తున్నది. గురూజీ ఉపసర్పించి, తన విధివిధానంగా ఆశ్లేషించి, చుంబించినారు. దేహంలో నూతనచైతన్య మావిర్భవించినది. కారణము తెలియదు. శిలాప్రతిమలో నిన్నటిదాకా ఉన్న శీతలత్వము మాయమైపోయింది. గలేషియాలాగా సజీవిన దేమోనని శంకించినారు. "అద్యప్రభృత్యేవనతాంగి తవాస్మి దాసః" అని నెమ్మదిగా మోకరించటానికి జారగిలబడినాడు.

యుద్ధ విరామం : మిత్రమండలి తరఫున జనరల్ స్మిత్ గారు యుద్ధవిరామ వొడంబడికపై సంతకం చేస్తున్నారు. ఇటాలియన్ జనరల్ గారు పక్కనస్థానిలబడి చూస్తున్నారు.

రెగ్గియో రేవుపద్ద మిత్రసేనలూ, ఆయుధసామగ్రి విరివిగా దిగుమతి అవుతూవున్నాయి.

రాయలసీమ బాంక్
లిమిటెడ్.
అనంతపురం జిల్లా కేంద్రశాఖ
4-10-43
అనంతపురంలో ప్రారంభింపబడును.

నోటీసు
శ్రీ రాజారంగయ్యప్పారావు బహద్దరు వారి బెజవాడ పూర్ హౌసుకు చెంది రాయనపాడు గ్రామంలోని పుమారు య 31-0 ట్లు మాగాని భూమిన్నీ, య 30-0 ల ఏరక భూమిన్నీ, కైకలూరు తాలూకా ఎడమల్లి శివారు కొర్లపాడు గ్రామంలోని, నూజివీడు రైలుస్టేషను సామీప్యములో న్న ఏ పూరు గ్రామంలోని, భూములైన మేలువరం హక్కునూ విక్రయించబడును.
వివరములు కావలసినవారు యీ దిగువ వారివద్ద తెలుసుకోవచ్చును.
పూలబావి వీధి, బెజవాడ. 17-9-43. (సం)డి. క్రిష్ణమూర్తి, టౌనేదార్, ఉయ్యూరు ఎస్టేట్.

ప్రకటన
నూతనసంవత్సరములో జరీభుగడి
చీరలు, కలయారి, రకరకాలవి 3 అం॥ నుంచి 6 అం॥ వెడల్పు కలిగి బార్డర్లు గల 5 గజ నుంచి 6, 7 గజ పొడవుగల చీరలు గ్యారంటీ రంగులతో గజం రూ. 2-8-0 మొదలు రూ. 3-8-0 లో గద్వాల్ పిలో బిల్కు, జరీ బార్డర్లు గజం రూ. 3-8-0 మొదలు రూ. 6-0-0 వరకు గలవు. ఒకదఫా పరీక్షించి చూడండి.
ఆర్డరులో 25% అడ్వాన్సు పంపవలెను.
శి. లింగిశెట్టి, జవళివ్యాపారి, కోయంబత్తూరు
C. LINGI CHETTY.

మెషినరీ అమ్మకము
సరిక్రొత్తది. క్రూడాయిలుతో పనిచేయు 10 హెచ్ పి లిస్టర్ కోల్డు స్టార్టింగు ఇంజను, 6.5 వాల్ కార్టు బ్రదర్సు బాల్ బేరింగు 110 ఓల్టు డైనమో. ఈ రెండు పంటు రెగ్యులేటరుతో ఒక ట్రాలీమీద అమర్చబడినవి. మార్బుల్ స్టోన్ స్విచ్‌బోర్డు, "V" బెల్టు డ్రైవు.
క్రూడాయిలుతో పనిచేయు 10 హెచ్ పి పెట్టర్ కోల్డు స్టార్టింగు - ఇంజను. 6 కే. పల్లియు. బాల్ బేరింగు "క్రాంప్టన్" డైనమో నటు రెగ్యులేటరు పూర్తి స్విచ్చిబోర్డుతో (సెకండ్ హ్యాండు). వివరములకు:-
ఎస్. దొరైసామి అండ్ సన్సు,
సెకెండు హ్యాండు మెషినరీ వర్తకులు,
పాలకరై, తిరుచినాపల్లి.

బిళ్లల మెషిన్
గవర్నరుగారి సర్టిఫికేటు, ఆస్సాం గవర్నమెంటు పి. హెచ్. డైరెక్టరు, టాటా ఐరన్ & స్టీల్ కంపెనీ లిమిటెడ్ వారిచే ప్రశంసింపబడినది.
సికిల్ ఎత్తడితో చేయబడినది. 25 తుల్లు తూనును. చాలాకాలం పనిచేయును. దీనితో పనిచేయుట సులభం. యాస్పిరిన్, క్వినైన్ వంటి ఆకారమున 5/16" & 3/8" డయామీటర్లలో 1/2 మొదలు 10 గ్రెయినుల వరకు బిళ్లలను అన్నిరకాల చూర్ణము, గట్టిపేస్టులు నుంచి చేయవచ్చును. గంటకు 300 బిళ్లలు తయారుచేయును.
విఖరం వెల రు. 16, పోస్టేజి రు. 0-12-0. ½ మొదలు 4 గ్రెయినుల బిళ్లలు చేయు మెషిన్ రు 8/-లు; 5 మొదలు 10 గ్రెయినులది రు. 10/-. నచ్చనిచో డబ్బు వాపసు చేయబడును.
THE TABLET MACHINE WORKS,
P.O. Kayasthan Road, Cawnpore.

గుణమేచెప్పగలదు
కుముద
స్త్రీల కుసుమ
ఋతుబద్ధము
ఋతుశూల
వ్యాధులకు కుముద
గర్భాశయంశోధనివారిణి
ఈశ్వరపార్శ్వసిద్ధమద్రాసు

ఆయుర్వేద వైద్యులకు
మంచి సదుపాయములు, కమీషను పద్ధతులు గలవు.
22 సం॥ అనుభవం. నమ్మకమైన గుణవంతములైన సమస్త ఆయుర్వేద ఔషధములు దొరుకును.
అన్నిచోట్ల ఏజంటులు కావలయును.
చరకాశ్రమము, అనకాపల్లి, విశాఖపట్టణం
ఏజంటులు:
ఒంగోలు - యూనియన్ మెడికల్ స్టోర్సు,
కర్నూలు - నేషనల్ మెడికల్ హాల్.

పటుత్వము, ధాతుపుష్టి శక్తి నొసంగుటలో 60 సం॥నుండి జగద్విఖ్యాతిగాంచిన ఆతంకనిగ్రహమాత్రలు వాడుడు. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1/-
ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మద్రాసు.
ఏజంట్లు:-త్రినివాస మెడికల్ స్టోర్సు, సార్కులోడ్డు, బెజవాడ
తాతా జాలయ్య సెట్టి, జనరల్ మర్చెంటు, ఒంగోలు.

జ్యోతిషాచార్య
ప్రొఫెసర్, యం. వి. మూర్తిరాజుగారు
26-9-43 నుంచి రాయలసీమ పర్యటనము బద్వేలునుంచి ప్రారంభించెదరు. శ్రీయుతులు డి. ఆర్. రెడ్డి, పి. యస్. శాయిగార్లు ప్రొఫెసర్ మూర్తిగారితోకలిసి పర్యటనము సల్పెదరు.

Edited, Printed & Published by S. Sambhu Prasad,
at the Andhra Patrika Press, No. 7. Thambu Chetty Street, G. T., Madras.